జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 10 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 7



## భద్రాద్రిలో భారీ వర్షం...

**భద్రాచలం, ఆగస్టు 9,ప్రజాజ్యోతి :** ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా ఉక్కబోతతో ప్రజలు, వృద్ధులు, చిన్నారులు నానా అవస్థలు పడ్డారు. వాతావరణం మేఘావృతం కావడంతో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని డ్రైనేజీలు, కాలువల్లో వరదనీరు పొంగి ప్రవహించింది. ఈ వర్షం రైతులకు కూడా అనుకూలంగా మారడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.








# సంస్కృతి, సాంప్రదాయాలు పాటించడంలో గిరిజనులకు ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం ఉంది.

- గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం

**భద్రాచలం, ఆగస్టు 9, ప్రజాజ్యోతి :** సంస్కృతి, సాంప్రదాయాలు పాటించడంలో గిరిజనులకు ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం ఉందని, ఆదివాసీ గిరిజనులను ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశ జనాభా సంస్కృతి, సాంప్రదాయాలు పాటించి ఆదివాసీ తెగ అంతరించిపోకుండా కాపాడుకున్న బారవుతామని, గిరిజన సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ గిరిజన భవన్లో ఐటీడీఏ పీవో బి.రాహుల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిగతా 2 లో...





## చేతబడి మూఢనమ్మకాలతో ఒకరిని హత్య



- మంత్రాలకు చింతకాయలు రాలవు డిఎస్పి ఎన్. చంద్రబాను
- కామెర్లతో యువతి మృతి
- చేతబడి చేశాడనే అనుమానంతో యువకుడిని కొట్టి చంపిన గ్రామస్తులు

2 లో...

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- ఆదివాసీలకు అండగా ఉంటాం - భద్రాద్రి జిల్లా ఓఎస్ డీ నరేందర్
- ఆదివాసీల అభివృద్ధే మా లక్ష్యం - భద్రాచలం ఏఎస్ పీ విక్రాంత్ కుమార్ సింగ్
- కన్నుల పండుగ లా ప్రపంచ ఆదివాసి దినోత్సవము
- సాంప్రదాయ నృత్యాలతో ర్యాలీ

**చర్ల , ఆగష్టు 9: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో అంగరంగ వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమం ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో మిగతా 6 లో...



# సంస్కృతి, సాంప్రదాయాలు పాటించడంలో గిరిజనులకు ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం ఉంది.

(మొదటి పేజీ తరువాయి...)

ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి తొలుత జ్యోతి ప్రజల్యలన చేసి అల్లూరి సీతా రామరాజు, గంటల దొర, మల్లు దొర, కొమరం భీం వంటి మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో ఆదివాసీల ప్రాణత్యాగాల ఫలితంగా 1982లో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్లో ఆదివాసీలు స్వచ్ఛ స్వాతంత్ర్యంగా జీవించడానికి 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ఆగస్టు 9న తీర్మానం చేసిందని, ఆనాటి నుంచి ఆదివాసీ తెగల గిరిజనులు వారి వారి సంస్కృతి, సాంప్రదాయాల పరంగా పండుగలా ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకుంటు న్నారన్నారు. ప్రపంచంలో ఏడు భాషల్లో 80శాతం గిరిజన ఆదివాసీకి సంబంధించిన భాషలే ఉన్నాయని, ఆదివాసీలు తక్కువమంది మాత్రమే తమ భాషలో మాట్లాడతారని దీంతో గిరిజన ఆదివాసీ సంస్కృతిని అంతరిం చిపోకుండా కాపాడుకోవాల్సిన

బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆదివాసీ గిరిజనులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్ర దించాలని, ఆదివాసీ గిరిజనుల కోసం తప్పనిసరిగా కృషిచేస్తానని గుర్తుచేశారు. ఆదివాసీలు పెళ్లితంతు, వ్యవసాయంలో పంటల సమయంలో వారు పండుగలా జరుపుకుంటారని ఊరంతా ఒకచోట చేరి వంట చేసుకుని జాతరలా గుడిపూజలు చేశాకే వంటదేలల్లో విత్తనాలు చల్లేవారని, కొత్త పంట చేతికి వచ్చినప్పుడు తొలుత ఊరంతా కలిసి



వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని ఆ సాంప్రదాయాన్ని మరువ కూడదన్నారు. తొలుత ఐటీడీఏ పీవో బి.రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి డేవిప్రాజ్, వివిధ ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి ఐటీడీఏ నుంచి లారీ ర్యాలీగా అంబేద్కర్ సెంటర్కు చేరుకుని అక్కడ గిరిజన ఆదివాసీ మహనీయుల విగ్రహాలకు, అమ రవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీలో అగ్రభాగాన కొమ్ముునృత్యాలు, డప్పు వాయిద్యాలు, కోయనృత్యాలతో సాంప్రదాయబద్ధంగా ర్యాలీ నిర్వహించారు. మళ్లీ ఐటీడీఏకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన స్టాలన్సు కలెక్టర్, పీవో, ఎస్పీలతో కలిసి పరిశీలించారు.

### గిరిజనులకు సేవచేసే అవకాశం రావడం సంతోషకరంగా ఉంది : కలెక్టర్ జితేష్ విపాటిల్

భద్రాద్రి జిల్లా కలెక్టర్గా ఇక్కడకు వచ్చాక ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాలుపంచుకుని గిరి జనులకు సేవచేసే అవకాశం నాకు రావడం సంతోషకరంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ అన్నారు. స్వాతంత్ర్యం రాకముందు బ్రిటీష్ వారు మన ఆటవీ సంపద కొల్లగొడుతుంటే ఆదివాసీ మహనీయులు వారిని అడ్డుకుని అడవులు అంతరిం చిపోకుండా కాపాడం వల్ల నేడు ఆదివాసీలు ఆటవీఫలాలు సేకరించి జీవనోపాధి పెంపొందించుకుంటు న్నారన్నారు. మన భూమి మన అడవి మన పంట పొలాలు కాపాడుకోవడం చట్టప్రకారం ఆదివాసీలుగా మన హక్కు అన్నారు. కాపాడుకున్న మన భూమిలో ఆర్గానిక్ పంటలను వేసి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలని గిరిజనుల సంక్షేమానికి తనవంతు కృషి తప్పక చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన రైతులు, నిరుద్యోగ యువత ఏ సహాయం కోసం వచ్చినా తప్పక చేస్తానని, ప్రదానంగా రైతులు చేపల చెరువులు, పండ్లతోటలు వంటివి సాగుచేసి జీవ నోపాధిని మరింత పెంచుకో వాలన్నారు. పిల్లలు పట్టుదలతో చదివి అనుకున్నది సాదించాలని, బాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గిరిజనులకు ఏ అవసరం ఉన్నా నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. ఆదివాసీలు ఆదివాసీ దినోత్సవాన్నిఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా




జీవనోపాధి పొందుతున్న గిరిజన మహిళలు తయారుచేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు ప్రధానమంత్రి నోట మళ్కీ బాత్లో లో మహిళలను ప్రశం సించడంతో జిల్లా పేరు లండన్ వరకు, ఖండాంతరాలకు పాకిపోయిందని ఈ సందర్భంగా మహిళలను కలెక్టర్ అభి నందించారు. మారుమూల గిరిజనుల కోసం జిల్లా కలెక్టరేట్లో ప్రత్యే ఆధార్ క్యాంపు ఏర్పాటు చేశామని, 8వేల మంది ఆధార్ కార్డుల కోసం పేర్లు నమోదు చేసుకున్నారని, వాటిని వారికి అందించడం జరిగిందన్నారు..

### గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు : ఐటీడీఏ పీవో రాహుల్

గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యా భివృద్ధికి ఐటీడీఏ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టామని, గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, భాషను వారు కాపాడుకుంటూ విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలలు నెల కొల్పాలని, ప్రతి పాఠశాలలో అన్నిరకాల మౌలిక వసతులు – కల్పించామని, ప్రధానంగా గిరిజన బాలికల పాఠశాలలో కాంపౌండ్ వాల్, ఆశ్రమ పాఠశాలల్లో కరెంటు, మంచినీరు, మెనూ ప్రకారం భోజనం ఇతర మౌలిక వసతులు కల్పిస్తు న్నామన్నారు. గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం పునాది నుంచే గట్టిప డటానికి ఉద్దీపకం వర్క్ ుక్–1, వర్క్ బుక్–2 ప్రవేశపెట్టడం వల్ల గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం 92 శాతం మెరుగుపడిందన్నారు. నిరుద్యోగ యువతకు, డిగ్రీ, పీజీ పిల్లలకు క్యారియర్ గైడెన్స్ ద్వారా శిక్షణలు ఇప్పి స్తున్నామని, అందులో భాగంగా 141 పాఠశాలల్లో కెరీర్ గైడెన్స్ ప్రవే శపెట్టడం జరిగిందన్నారు. అన్ని మండలాల్లో ప్రకృతి వ్యవసాయం చేసేలా చర్యలు చేపడతామన్నారు. ఎంఎస్ ఎంయూ యూనిట్ ద్వారా చిన్నతరహా పరిశ్రమలు పెట్టుకుని జీవనోపాది పెంపొందించుకోవడానికి కృషిచేసామన్నారు. కోయతెగకు సంబంధించి ఇలవేల్పుల జాతరలు, ఇతర గోత్రాలు పాతతరం కోయ తలపతులు, ఆర్తి బిడ్డలను బృందంగా ఏర్పాటు చేసి 120 గ్రామాల్లో సేకరించడం జరిగిందని, సెప్టెంబరు మాసంలో ఆ పుస్తకాన్ని విడుదల చేస్తామన్నారు. ఐటీడీఏ ఉన్నది గిరిజన సంక్షేమానికి, గిరిజనుల కోసమేనని ఐటీడీఏ అధికారులు సిబ్బంది ఇందుకోసం పనిచేస్తున్నారని, గిరి జనులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని కోరారు.

### ఆదివాసీలకు సేవచేసే అవకాశం దక్కడం ఆదృష్టం 1 సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్వచ్ఛమైన మనస్సును ఆదివాసీ గిరి జనులకు, ఆదివాసీ బిడ్డలకు సేవచేసే అవకాశం రావడం చాలా అదృష్టమని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అన్నారు. ఆదివాసీ గ్రామాల్లో నివసించే గిరిజన కుటుంబాలు తమ భూములకు సంబంధించి ఏ సమస్య ఉన్నా నేరుగా తనను సంప్రదించాలని, మధ్య వర్తులను ఎవరినీ కలవద్దని, సమస్యలు "లిఖితపూర్వకంగా తన దృష్టికి తెస్తే నా వంతు సహకారంగా సమస్యలు పరి ష్కరించేలా కృషిచేస్తానన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం పని చేయడమే నా ఉద్యోగ ధర్మమన్నారు. అనంతరం గిరిజన మ్యూజియం కాపీ టేబుల్ బుక్ ఆవిష్కరణ, చర్ల సున్నల గుంపునకు చెందిన ముత్యాలమ్మ జాయింట్ లేయబిలిటీ గ్రూప్

మహిళలు చిరుధాన్యాలతో కొత్తగా తయారుచేసే ఇప్పపువ్వు బర్ఫీ, ఇప్పపువ్వు చాక్లెట్, ఇపపువ్వు లడ్డూలు ఆవిష్కరించారు. మిల్లెట్ బిస్కెట్లు ప్రాచుర్యంలోకి రావడంతో తయా రుచేస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. విద్యారంగం, ఆదివాసీ సేవారంగం, క్రీడల విభాగం, అడ్వకేట్, సాంస్కృతిక విభాగాల్లో విభాగాల్లో ప్రావీణం సాదించిన వీసం జ్యోతిర్మయి, మురళి, దివ్య, ఇర్పా జగపతి, చెప్పలే కొమ్మిరెడ్డి. బత్తుల సంజన, తెల్లం శ్రీతేజ, పాయం రవివర్మ, నాగుల శ్రీరాములు, కోండ్రు వీరాస్వామిలను సన్మానం చేసి మెమోంటోలు అందజేశారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం




**భద్రాచలం, ఆగస్టు 9,ప్రజాజ్యోతి :** భద్రాచలం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్, మార్కెట్ సెంటర్లలో ఆదివాసీ దినోత్సవాన్ని నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ మానే రామకృష్ణ ముందుగా మన్యం వీరుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచం మనవరకు ఆదివాసీలే మూలమని, ఆదివాసీ హక్కులు, చట్టాలు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల కో–కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, సీనియర్ నాయకులు కొల్లం జయప్రేమ్కుమార్, అయినాల రామకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలు కావూరి సీతామహాలక్ష్మి, కార్మిక విభాగం నాయకులు చిట్టిమళ్ల అనిల్ కుమార్ , ఆటో రావూరి రవికిరణ్ పాల్గొన్నారు.

## చేతబడి మూఢనమ్మకాలతో ఒకరిని హత్య

**టేకులపల్లి, ఆగష్టు09, ప్రజాజ్యోతి:** ప్రస్తుతం ఆధునిక కాలంలోనూ పలు మారుమూల గిరిజన గ్రామాలలో మూఢనమ్మకాలతో హత్యలు చేస్తూనే ఉన్నారని, ఇదే కోవలో ఆళ్లపల్లి మండలంలో చేతబడి అనే మూఢనమ్మకాలతో ఒకరిని హత్య చేయడం జరిగిందని, మంత్రాలకు చింతకాయలు రాలుతాయా అని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను అన్నారు. శనివారం తెగులపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి వివరాలను వెల్లడించారు. వెనుకటి కాలంలో కొంతమంది హేతు వాదులు, మంత్రాలు తంత్రాలు మీద నమ్మకం లేని వారి నోటినుండి పుట్టిన మాట కావచ్చని, ఇది చెట్టుమీద ఉన్న చింతకాయలు కావాలంటే చెట్టెక్కి కోసుకోవడమో, పెద్ద గడ పెట్టి కోయడమో చేయాలి కానీ, చెట్టు క్రిందకు వెళ్లి చింత కాయలను చూస్తూ మంత్రం పఠిస్తే అవి రాలవు కదా అన్నారు. ఒక మనిషి మీద అనుమానం వచ్చిందంటే జీవితాంతం ఉంటుందనే మాటను సార్థకం చేశారని, గ్రామస్తులు తమ గ్రామంలో చేతబడి చేశారనే నెపంతో ఒకరిని చెట్టుకు కట్టేసి చితకబాదారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆ చేతబడి ఎందుకు చేశారని ప్రశ్నించిన ఆ వ్యక్తి సమాధనం చెప్పక పోవడంతో నిజాన్ని ఒప్పుకోవాలని చితకొట్టారని, అసలు విషయం యువతి కామెర్లతో మృతి చెందడం జరిగిందన్నారు. ఈనెల 6వ తేదీన ఆళ్లపల్లి మండలంలోని భూసరాయి గ్రామంలో గుత్తి కోయ కుటుంబాలు ఉంటున్న బస్తాయి గ్రామంలో మంత్రాల నేపంతో మడకం బీడ (అలియాస్) రాజు (35) ను గ్రామస్తులు కర్రలతో దాడి చేసి కొట్టడంతో మృతి చెందాడని తెలిపారు. గ్రామంలో రెండు రోజులు క్రితం ఒక మహిళ మృతి చెందడంతో రాజు మంత్రాలు చేయడం వల్లనే మృతి చెందిందనే అనుమానంతో కొందరు గ్రామస్తులు కొట్టి చంపారన్నారు. మూఢ నమ్మకాలపై ప్రభుత్వం పలు విజ్ఞాన వేదికలు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసులు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో ఇంకా అమానుష ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆళ్లపల్లి మండలంలో పదవ తరగతి చదువుతున్న గంగి అనే విద్యార్థిని కామెర్లతో బాధ పడుతూ చికిత్స పొందుతుందని, రోజులు గడుస్తున్న కామెర్లు ముదిరి పోతున్నాయని, తప్ప తగ్గటం లేదన్నారు. చికిత్స పొందుతూ రెండు రోజులు క్రితం మృతి చెందడం జరిగిందని తెలిపారు. రాజు చేతబడి చేయడం వల్లనే ఆ యువతి వైద్యానికి ఎంత ఖర్చు పెట్టినా బతకలేదని కొందరు అనుమానించారని, చేతబడి చేశాడనే అనుమానంతో బాలికకు సంబంధించిన ఏడుగురు బంధువులు కలిసి రాజును చితకబాదారని, తీవ్రంగా గాయపరచడంతో రాజు చనిపోయాడన్నారు. మృతదేహాన్ని బుసురాయి గుట్టలలో పడవేశారని, పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి అక్కడి నుంచి మృత దేహాన్ని స్వాధీనం చేసు కున్నారని తెలిపారు. పోర్ట్ మార్టం కోసం ఇల్లందుకు తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసార్ దర్యాప్తు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చేతబడిలను నమ్మవద్దని సూచించారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

- ఆదివాసీ మూలాలను పెగిలించేందుకు కేంద్రం కుట్ర
- ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు



**పినపాక, ఆగష్టు 09(ప్రజాజ్యోతి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదివాసీల హక్కులను, కళ లను రాస్తుందని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మడుగు రమేష్ అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసీలు సుమారు మూడు కిలో మీటర్ల మేర ఆదివాసి నృత్యాలతో, కొమ్ము వాయిద్యాలతో అలరించారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మండల అధ్యక్షులు దుబ్బ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కొమరం భీమ్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆదివాసీలు విద్యాపరంగా అభివృద్ధి చెంది అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసి కళలను, భాషను కాపాడుకోవాలని అప్పుడే వారికి మనుగడ ఉంటుందని తెలియజేశారు. ఆదివాసీల మూలాలను పెగిలించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఈసందర్భంగా ఆరోపించారు.ఆదివాసి దినోత్సవం అంటే కేవలం పండగ కాదని వారి హక్కులను కాపాడుకోవడం, ఆదివాసీల జీవితాన్ని పరిరక్షించుకోవడం అన్నారు.గిరిజనులకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడంలో కేంద్ర ప్రభుత్వము విఫలమైందన్నారు.ప్రభుత్వాలు చట్టాల్ని పటిష్టంగా అమలు చేసి ఆదివాసీల ఉనికిని కాపాడాలన్నారు.నేటికి పలువురు పేద గిరిజనులు పోరాటాల ద్వారా భూమిని సంపాధించారే తప్ప ఏ ప్రభుత్వాలు ఇచ్చినవి కావన్నారు. ప్రస్తుతం మణిపూర్ లో జరిగిన దాడులకు కేంద్ర ప్రభుత్వం జవాబు చెప్పాలన్నారు. ఆదివాసీలపై జరుగుతున్న అణచివేత దోరణి ఆపకుంటే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవన్నారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీ హక్కులు, చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో ఆదివాసీ మహిళలపై జరిగిన సంఘటన సిగ్గు చేటని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులను,ఆదివాసీ నాయకులను ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్ లు సన్మానించారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సీఐ, ఎస్సై లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కొమరం కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 9, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి మండల అధ్యక్షుడు మడివి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి "జై ఆదివాసి – జై జై ఆదివాసి, ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేస్తూ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ ఆదివాసి సమాజం శతాబ్దాలుగా అడవులు, ప్రకృతితో మమేకమై జీవనం సాగిస్తూ దేశ అభివృద్ధిలో విశేష పాత్ర పోషించిందని పేర్కొన్నారు. తమ హక్కులు, భూములు, సంపదలను కాపాడుకోవడంలో ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి ఆదివాసి కుటుంబానికి విద్య, ఉపాధి, ఆరోగ్య సదుపాయాలు చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ సున్నం లలిత మాట్లాడుతూ యువత ఆదివాసి చరిత్రను తెలుసుకొని, తమ సంస్కృతిని కాపాడుకోవడంలో ముందుండాలని సూచించారు. కుంజ వెంకటేశ్ దొర, చింత నరసింహారావు, సున్నం జయరాజు, సున్నం చిరంజీవి, కారం రాజేష్, సున్నం రమేష్ తదితర ఆదివాసి నాయకులు కూడా ప్రసంగించారు. స్థానిక ప్రజలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆనందంలో తోబుట్టువులు

- రాఖీ పండుగకు చిన్న, పెద్ద తేడా లేదు



**సుజాత నగర్ ఆగష్టు 9 ప్రజాజ్యోతి :** రక్షా బందన్ అంటే పూర్వం దేవతలకు, రాక్షసుల కు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం.. నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని, తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు.

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆధ్వర్యంలో భారీ చేరికలు



**గుండాల. ఆగస్టు9. ప్రజాజ్యోతి:** సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ( ప్రజాపంథా) నిర్వహిస్తున్న ప్రజల హక్కులకోసం. నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల కోసం పోరాడే పార్టీ అని ఆకర్షితులై గుండాల మండలంలో పలు గ్రామాల చెందిన ఊకె బాబు, కుంజా కృష్ణ లు శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఆ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకు లు కొమరం శాంతయ్య నాయకులు తెల్లం రాజు, కోడూరీ జగన్, ఈసం చంద్ర య్య, బోర్ర వెంకన్న, పూనెం లక్ష్మయ్య, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, సనప కు మార్, వూకె శ్రావణ్, మోకాళ్ళ ఆజాద్, పూనెం ప్రభాకర్, పూనెం మోహన్ రావు, లక్ష్మీనారాయణ , అరేం రమేష్, మోకాళ్ళ పోతయ్య ,ఊకే వెంకన్న, ఈ సం శ్రావణ్ పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**పినపాక, ఆగష్టు 09(ప్రజాజ్యోతి):** పినపాక మండల వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో రాఖీ దుకాణాల వద్ద వద్ద సందడి నెలకొంది.రక్షా బంధన్‌ను కుల మతాలకు అతీతంగా జరుపుకున్నారు. అన్నతమ్ముడు, అక్కచెల్లెల్లు రాఖీలు కట్టి స్వీట్లు పెట్టారు.సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుందని,రాఖీ అంటే రక్షణ అని అర్థం తో సోదరి తన సోదరుడికి రాఖీ కడుతుందని పెద్దలు చెబుతున్నారు. సోదరికి సోదరుడు జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని రాఖీ పండగ ఘనంగా నిర్వహించారు.





## రక్షాబంధన్ వేడుకలు







**ఇల్లందు, ఆగస్ట్ 9, ప్రజాజ్యోతి:** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ లో శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) స్వగృహంలో వారి తోబుట్టువులు రాఖీలను కట్టారు. అనంతరం ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రతి ఒక్కరూ రాఖీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## దొంగతనానికి పాల్పడిన ఐదుగురిని అరెస్టు చేసిన పోలీసులు

- వివరాలు తెలియజేసిన డీఎస్పీ రవీందర్ రెడ్డి





**పినపాక,ఆగష్టు 09(ప్రజాజ్యోతి) :**పినపాక మండలం సింగిరెడ్డిపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్ల వద్ద రాగి వైర్ దొంగతనానికి పాల్పడిన ఐదుగురు దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ రవీంద ర్ రెడ్డి వివరాలు తెలిపారు. రాగి వైరు చోరీ ఘటనలో దొంగతనానికి ఉపయో గించిన కియా కారు, రూ.4 లక్షల విలువైన రాగి వైర్, ఐదు సెల్ఫోన్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ లను డీఎస్పీ అభినందించారు.

## ఈ ప్రయాణం కలయిక వైపైతే



**గుండాల. ప్రజా జ్యోతి 9.** ప్రజా పోరాటాలు సన్నగిల్లుతున్న నేపథ్యంలో వీరి ప్రయాణం కలయిక వైపు మారితే ప్రజా పోరాటాల పటిమ ఉధృతమవుతుంది అందుకే వీరి కలయిక ఎంతైనా అవసరమని ఒక్కసారి ఈ ప్రయాణంలో ఈ ఆలోచన ఇద్దరి మనసులో మెదిలితే బాగుంటుంది ఒకప్పుడు ఒకే జెండా ఎజెండా కింద పని చేశారు విభేదాల కారణంగా జెండాలు మారి ఏజెండా మారింది ఇప్పుడు సమస్యపై వేరు వేరు జెండా కింద కలిసి నడుస్తున్న వీరు వీరి ప్రయాణం కలయిక వైపు అడుగుపడితే పార్టీ పూర్వవైభవమే కాదు విప్లవ శ్రేణులు అభిమానులు ఆనందపడతారు అనడంలో సందేహం లేదు. వీరే మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య మరొకరు న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మాజీ అజ్ఞాత దళ నేత ఆవునూరి మధు వీరు ఇరువురు శనివారం గుండాల మండల కేంద్రంలో ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి హాజరై వేరు వేరు జండాలపై వేరువేరుగా ఒకే బాని వినిపించినప్పటికీ ఒకే జెండాపై కలిసి వస్తే బాగుంటుంది అంటూ అనుకుంటున్నా సందర్భంలోనే తిరిగి ప్రయాణంలో ఒకే వాహనంలో కలిసి ప్రయాణించడం అందరినీ ఆనందపరిచింది పేద ప్రజల అభ్యున్నతి కోసం అజ్ఞాతంలో ఒకరు శాసనసభ ద్వారా మరొకరు ఉద్యమాలు నిర్వహించి విభేదాల కారణంగా విడిపోయారు బడుగు బలహీన వర్గాల పేదల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించి ఇల్లందు నియోజకవర్గంలో ఐదు సార్లు జరిగిన శాసనసభ ఎన్నికలలో తిరుగులేని విజయాన్ని అందుకున్న వీరు పార్టీ విభేదాల కారణంగా విడిపోయి వేరువేరుగా పనిచేస్తున్నారు. కారణంగా ప్రజా ఉద్యమాలపై మక్కువ సన్నగిల్లుతున్న నేటి ఈ సమయంలో వీరి ప్రయాణం కలయిక వైపు అడుగుపడితే బాగుంటుంది అంటూ ప్రజా ఉద్యమాల పై ప్రజల భావన పెరుగుతుందని విప్లవ శ్రేణులు అభిమానులు అంటున్నారు ఉద్దండ నాయకులు ఒకే వాహనంలో ప్రయాణం చేస్తూ ఈ ప్రయాణం ఒకే జెండా ఎజెండా కింద ప్రయాణం చేసేలా మారుతే బాగుంటుంది అంటూ పెదవి విరుస్తున్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**జూలూరుపాడు, ఆగష్టు 9(ప్రజా జ్యోతి ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని కొయ గిరిజనులు ర్యాలీ నిర్వహించారు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించి ప్రపంచ ఆదివాసి దినోత్సవం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు పాపికొల్లు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న కొమరం విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గిరిజన సాంస్కృతిక కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకోవడం ఎంతో గర్వకారణం అని కానీ స్వాతంత్రం వచ్చి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ గిరిజనులకు న్యాయం జరగడం లేదని అన్నారు గిరిజనులకు సమాన హక్కులు కల్పించినప్పుడే ఆదివాసి దినోత్సవానికి సార్థకత ఉంటుందని అన్నారు కొమరం భీం లాంటి వ్యక్తి గిరిజన కుటుంబంలో పుట్టి పేదవారి కోసం తుపాకీ పట్టి పోరాడిన గొప్ప ధీరుడు అని ఏ వర్గం కోసం మతం కోసమో తాను పోరాటం చేయలేదని పేదవారికి సమాన హక్కులు ఉండాలని పేదవారికి అన్యాయం జరగకూడదు అని పోరాడిన గొప్ప వ్యక్తి అని జమీన్ జంగ్ అనే నినాదాలతో ముందుకు వెళ్లిన వ్యక్తి అన్నారు కార్యక్రమంలో గిరిజన నాయకులు తెల్లం నరసింహారావు దొర. కోడెం సీతాకుమారి ఎదళ్ళపల్లి వీరభద్రం కొరస రమేష్. శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

- ఆదివాసుల సంస్కృతి. సాంప్రదాయాలే మన వార సత్వానికి అసలైన సంపద
- అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ ఉక్లా




**టేకులపల్లి,ఆగష్టు09,ప్రజాజ్యోతి:** టేకులపల్లి హెడ్ క్వార్టర్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నెల్లూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ హుక్ల పాల్గొని మాట్లాడుతూ చుట్టూ దట్టమైన అరణ్యం.. కొండకోనల మధ్య ఆవాసం.. సంప్రదాయాలు, కట్టుబాట్లతో జీవనం.. విలక్షణమైన ఆహార్యం.. గొప్ప ఐక్యత, అడవితల్లి ఒడిలో నిత్యం ఒదిగి సాగే పయనం.. ఇలా ప్రత్యేక జీవనశైలి ఆదివాసీల సొంతం. వాళ్లే దేశానికి మూలవాసులు. నీతినిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న గిరి మాణిక్యాలు. తమ సంస్కృతిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ భవిష్యత్తుపై కోటి ఆశలు పెట్టుకుని, మనుగడ సాగిస్తున్న అడవి బిడ్డలు. దేశవాసులకు అనేక ఉత్పత్తులను అందిస్తూ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వారిపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. దీంతో ఇప్పటికీ గిరిజన గూడేలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి అని వారు అన్నారు.అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వొచ్చు. వారిపై గల కేసులను ఎత్తివేయాలి. తెలుగు రాష్ట్రాల్లో దీని అమలు అరకొరగా జరిగింది. మన రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉంది. ఆ ప్రకారం.. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎటువంటి హక్కూ లేదు. అయినప్పటికీ షెడ్యూల్డ్ ప్రాంతంలో 50 శాతానికిపైగా సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారు. గిరిజన విద్య పేరుతో ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు ఏజెన్సీలో పాలకులు అవకాశం కల్పించారు. ఆదివాసీ చట్టాలు అక్కరకురాని చుట్టాలుగా మారాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు పెనక రామస్వామి. భూక్య శివ నాయక్ గూగుల్ రామచంద్రనాయక్. గొగ్గల చిన్న. బోడ మంగీలాల్. ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ బానోత్ క్రాంతి కుమార్ జిల్లా నాయకులు. పి ఓ డబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు సోనా,నాగమణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కులు చట్టాలు కాగితాల కె పరిమితమా: నేతలు



**గుండాల ప్రజా జ్యోతి 9.** ఆదివాసి హక్కులు చట్టాలు కాగితాలకే పరిమితమై ఆదివాసుల జీవితాలు దుర్భరంగా మారాయని మాస్ లైన్ రాసిన నాయకులు గుమ్మడి నరసయ్య న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మధు తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కొడెం వెంకటేశ్వర్లు గుంపిడి వెంకటేశ్వర్లు సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య అన్నారు గుండాల మండల కేంద్రంలో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని డప్పు వాయిద్యాలతో గిరిజన నృత్యాలతో ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ ముందు కొమరం భీమ్ కు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు ఆదివాసుల జీవితాలు సిద్ధమై పోతున్నాయని ఆదివాసుల వ్యవసాయ వ్యవసాయేతర పనులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ప్రభుత్వాలు మారిన ఆదివాసుల జీవితాలు మారడం లేదని అన్నారు కగార్ పేరుతో ఆదివాసులను చంపుతున్నారని మధ్య భారతదేశం దేశ అడవుల్లో దొరికే అనేక రకాల ఉత్పత్తులను కంపెనీలకు దారంతత్వం చేయడంలో భాగంగానే నక్సలైట్లను నిర్మూలించాలని చూస్తున్న మోడీని గద్దెదించాలన్నారు ఈ కార్యక్రమంలో గుండాల సీఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆదివాసుల పిల్లలు విద్య లో రాణించినప్పుడే వారి జీవితాలు మారుతాయని పిల్లలను ఇంటర్ డిగ్రీల కే పరిమితం చేయకుండా పంపించి చదివించాలని కోరారు ఈ కార్యక్రమంలో కుండాల ఎస్సై రాహుల్ నాయకులు ముక్తి సత్యం సీతారాములు ఈసం శ్రీను రమణయ్య వీర్రయ్య ఇసం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం

- ఆదివాసి యువత అన్ని రంగాల్లో రాణించాలని -ఎస్పి ఆర్ సతీష్ కుమార్





**పాల్వంచ(రూరల్), ఆగష్టు 09,ప్రజా జ్యోతి:**మండలం లోని చంద్రాలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్,పాల్వంచ రూరల్ ఎస్సై బి సురేష్,సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి మాట్లాడుతూ ఆదివాసి యువత అన్ని రంగాల్లో రాణించాలని అలాగే చదువుల్లో ఉన్నతంగా రాణించాలని యువత ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు కాకూడదని మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదు అని అలాగే సైబర్ నేరాలకు గురి కాకూడదు అని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అలాగే చదువుల్లో ఉన్నతంగా రాణించాలని సూచించనైనది అలాగే గ్రామీణ రైతాంగం పంట సాగు సమయంలో నకిలీ విత్తనాల విక్రయ దళారుల చేతుల్లో మోసపోకూడదని సూచించనైనది అలాగే చిన్న పిల్లలను ఉద్దేశిస్తూ చదువుకునే పిల్లలు మంచిగా చదువుకోవాలని ఆకర్షణ పేరుతో మోసపోకూడదని జీవితాలను నాశనం చేసుకోకూడదని పిల్లలకు సూచించనైనది అలాగే పెద్దలకు వారి పిల్లల పట్ల పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించనైనది.అలాగే ఆదివాసి యువకులు మంచిగా చదువుకోవాలని అలాగే అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని ఆశించనైనది.ఇట్టి కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ యువకులకు వాలీబాల్ కిట్టులను అలాగే చిన్న పిల్లలకు స్లేట్ (పలకలను)అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.అలాగే పాల్వంచ రూరల్ ఎస్సై బి సురేష్ వారి సిబ్బంది అలాగే చంద్రాల గూడెం తుమ్మలగూడెం రేగుల గూడెం మామిడిగూడెం రాళ్లచిలక గ్రామాలకు చెందిన పెద్దలు మహిళలు యువకులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**ఆళ్ళపల్లి. ఆగస్టు9. ప్రజాజ్యోతి** ఆళ్ళపల్లి మండల కేంద్రంలో శనివారం అక్షర సమిధ స్వచ్ఛంద సంస్థ సహకారం తో ఆదివాసీలందరూ ఏకం కావాలని మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరరావు అన్నారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని.గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాల నృత్యాలతో గిరిజన వేషధారణతో డప్పు వాయిద్యాల. కొమ్ము నృత్యలతో. కోలాటాలు డీజే చెప్పుల్ల నడుమ మండల కేంద్రం నడుమ గల స్థలం వరకు ర్యాలీ ప్రదర్శనగా వెళ్లి కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఆదివాసీల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు ప్రపంచ ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలకు తదితర హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసీలంతా ఏకతాటిపై నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈడబ్ల్యుసిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోడియం బాలరాజు తెల్ల వెంకటేశ్వర్లు కొరసా జై రాంబాబు ఏడబ్ల్యు సిఏ భద్రాద్రి జిల్లా కార్యదర్శి జోగు రాంబాబు మాజీ ప్రజాప్రతినిధులు సమ్మయ్య పాపా రావు.లక్ష్మి. సమ్మక్క నరసింహారావు. లక్ష్మయ్య సాంబశివరావు. సత్యం గాదేరాజు వెంకటకృష్ణ. వినోద్.రమేష్ ఈశ్వర్. రామనాథం. గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు





## ఘనంగా ఆదివాసీ దినోత్సవం

- వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్
- ఆదివాసీ నాయకులు టేకులపల్లి సిఐ, ఎస్సైలకు సన్మానం



**టేకులపల్లి,ఆగష్టు09,ప్రజాజ్యోతి:**మండలంలోని ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని తుడుందెబ్బ కో– కన్వీనర్ కల్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, బోడు ఎస్సై పి.శ్రీకాంత్ లు విచ్చేసిన వారిని ఆదివాసి బిడ్డలు ఘనంగా సన్మానించారు. కోరం సురేందర్ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించుకోని గిరిజన యువతకు గిరిజన చట్టాలు హక్కులపైన అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆదివాసులు ఐక్యంగా ఉంటూ,హక్కుల కోసం పోరాడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఈది గణేష్,కుంజా సాంబయ్య, పోశాలు, నర్సింహారావు, కుంజా వీరభద్రం,మాడె బాబు, సమ్మయ్య, ఈసాల రవి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి చట్టాలను కాపాడాలి

- ప్రతి మండల కేంద్రంలలో ప్రభుత్వం అధికారికంగా ఆదివాసి దినోత్సవాన్ని జరపాలి



**భద్రాచలం. టౌన్, ఆగష్టు 9(ప్రజాజ్యోతి):**ఆదివాసి చట్టాలను కాపాడాలి అని,ప్రతి మండల కేంద్రంలలో ప్రభుత్వం అధికారికంగా ఆదివాసి దినోత్సవాన్ని జరపాలి అని సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ,సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు సాధనపల్లి సతీష్ , మునిగేలా శివ ప్రశాంత్ లు అన్నారు.భద్రాచలం పట్టణం లో ఆటో జేఏసీ, సిపిఐం ఎమ్ ల్ మాసలైన్ పార్టీ,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్, పాత మార్కెట్ సెంటర్ లో గల మన్యం వీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రపంచ ఆదివాసి దినోత్సవం ఐటిడిఏ పరిధిలో మాత్రమే అధికారికంగా జరుపుతున్నారని,.ప్రతి మండల కేంద్రంలో ఆదివాసీల్ని ఐక్యం చేసి మన్యం వీరుల గురించి వివరించి ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ ప్రతి ఆదివాసి బిడ్డని పాల్గొనేలా చేస్తూ ఆదివాసి చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసీలు కలిసి పోరాటాలు నిర్వహించాలని,ఆదివాసి ప్రజలందరినీ చైతన్యవంతం చేస్తూ మండల కేంద్రాలలో కూడా అధికారికంగా చేయాలని వారు అన్నారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పండగ చేయాలని నిర్ణయించడం సంతోషకరం కానీ ఆదివాసులు పడుతున్న బాధల్నిగుర్తించాలని,ఆదివాసుల్ని మోసం చేస్తూ వ్యాపారాలు ,కాంట్రాక్టర్లు ఇసుక మాఫియా , వైన్స్ సిండికేట్ మాఫియా ఇలా ఎన్నో చేస్తున్నారని వాటి అన్నిటి మీద కూడా వారందరికీ చైతన్యవంతం చేస్తూ వారిని మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ వారి జీవన అభివృద్ధికి సహకరిస్తూ నిరంతరం ఆదివాసీలను ప్రభుత్వాలే ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు.ఆదివాసులందరికీ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఆదివాసి సంస్కృతిని ఆదివాసి చట్టాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు శంకరన్న, శ్రీనివాస్ ,సురేష్ ,పాషా .సిపిఐ నాయకులు కొక్కిరేణి అశోక్ కుమార్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి దూరంగా ఆదివాసీలు



**బూర్గంపహాడ్, ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** నేటి ఆధునిక యుగంలో ఆదివాసీలు అభివృద్ధికి దూరంగా ఉంటున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కృష్ణసాగర్లో కొమరం భీం విగ్రహానికి నాయకులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ దినోత్సవం కావడంతో మండలంలో ఆదివాసీ గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివాసీ సంఘాల నాయకులు జెండా ఆవిష్కరణలు నిర్వహించి మన్యం వీరుల విగ్రహాలకు నివాళులర్పించి ఆదివాసీ వేడుకలను పండుగలా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులతో పాటు కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఇంగువ రమేష్, కాటం వెంకటరామిరెడ్డి, రహీంఖాన్, బోడ దివ్య, కొట్టే బాలయ్య, రవి, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్



**బూర్గంపహాడ్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి):** అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు రక్షాబంధన్(రాఖీ) ప్రతీకగా నిలుస్తుంది. పారిశ్రామిక ప్రాంతమైన సారపాకతో పాటు బూర్గంపహాడ్ మండలంలోని బూర్గంపహాడ్, లక్ష్మీపురం, మోరంపల్లిబంజర్, టేకులచెరువు, అంజనాపురం, కోయగూడెం, తాళ్లగొమ్మూరు, ఇరవెండి, మోతే పట్టీనగర్ తదితర గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను శనివా రం ఘనంగా జరుపుకున్నారు. అన్నా, తమ్ముళ్లకు అక్కాచెల్లెళ్లు బొట్టు పెట్టి అక్షిం తలు వేసి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి తమ ప్రేమను చాటుకున్నారు. ప్రేమతో తమకు రాఖీ కట్టినందుకు అన్నా, తమ్ముళ్లు ఎంతో ప్రేమతో కానుకలు సమర్పించి ఆనందాన్ని పంచుకున్నారు. దీంతో మండలవ్యాప్తంగా రాఖీపౌర్ణమి సందడి నెలకొన్నది.

## శివాలయంలో ఘనంగా చండీ హోమం



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 9, ప్రజా జ్యోతి:**అన్నపురెడ్డిపల్లి లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం భక్తిపర వాతావరణంలో చండీ హోమం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణలతో కూడిన హోమ యాగం ఆలయ ప్రాంగణాన్ని పవిత్రంగా తీర్చిదిద్దింది.హోమ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్యాల నరసింహారావు కుటుంబంతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. చండీ హోమంలో ఎర్రగుంట, అన్నపురెడ్డిపల్లి గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పౌర్ణమి ప్రత్యేక కార్యక్రమం విజయవంతం కావడంలో ఆలయ మేనేజర్ పివి రమణ, సిబ్బంది మరియు వలంటీర్ల సేవలను గుర్తించాలి. ఆలయ గోపురం, ప్రాంగణం పూలతో అలంకరించబడింది. భక్తులు "ఓం నమఃశివాయ" నినాదాలతో దేవస్థానం వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చేశారు.ఈ కార్యక్రమం స్థానికులు, భక్తుల మధ్య ఆధ్యాత్మిక సమన్వయాన్ని మరింతగా పెంచింది. పౌర్ణమి పర్వదిన వేళ ఇలాంటి కార్యక్రమాలు పుణ్యక్షేత్ర సాంప్రదాయాన్ని నిలబెట్టేందుకు మేలుగా నిలుస్తున్నాయి.

## పెంపుడు జంతుకు రాఖీ కట్టిన యువతి మురిసిపోయిన కుటుంబం



**ఇల్లందు ఆగస్టు 9, ప్రజాజ్యోతి:** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఇంట్లో కుటుంబ సభ్యులతో సమానంగా పెరిగే పెంపుడు జంతువు విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండే కుక్క( పేరు మింటు )కు వారి అన్నదమ్ములతో పాటు మింటు కుక్కపిల్లకు సైతం శనివారం రాఖీ కట్టి మురిసిపోయారు. పట్టణంలోని 24 ఏరియా లో నివాసం ఉంటున్న ఓ కుటుంబంలో ఈ రాఖీ పౌర్ణమి వేడుకలలో భాగంగా ఆ కుక్కపిల్లను ఆప్యాయంగా చూసుకునే అమ్ములు అని యువతి రాఖీ కట్టారు. ఆ కుక్కపిల్ల సైతం అత్యంత ప్రేమగా ఉత్సాహంగా ఆరాటంతో రాఖీ కట్టించుకోవడం జరిగింది.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**టేకులపల్లి,ఆగష్టు09, ప్రజాజ్యోతి :**

సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయ తల కు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను టేకులపల్లి మండలంలోని ప్రజలంతా శనివారం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు.ప్రతీ ఇంట్లో సోదరిమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి అప్యాయతను చాటారు. యువతులు,మహిళల సందడితో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. అందరూ రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు.





## ఘనంగా మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు నిర్వహించిన - క్రిష్ణ మహేష్ యువసేన



**పాల్వంచ(రూరల్),ఆగష్టు 09,ప్రజా జ్యోతి:** క్రిష్ణ మహేష్ యువసేన ఆధ్వర్యంలో ఆగస్టు 9 శనివారం నాడు సినీనటుడు,సామాజిక సేవకుడు సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక బస్టాండ్ నందు ప్రయాణికుల మధ్య కోలాహలంగా జరుపుకున్నార.ఈ సందర్భంగా అభిమాన సంఘ నాయకులు మాట్లాడుతూ మహేష్ బాబు కేవలం సినిమాలకే పరిమితం కాకుండా సామాజిక సేవలో కూడా అగ్రభాగాన నిలిచారని,4500 మందికిపైగా చిన్నారులకు గుండె చికిత్సలు చేపించి ఆయా కుటుంబాలకు దేవుడిగా నిలిచారని కొనియాడారు.ఇవేకాక ఇంకా మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు.అనంతరం ప్యాణికులకు చికెన్ బిర్యానీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్రిష్ణ మహేష్ యువసేన జిల్లా అధ్యక్షులు కనగాల రాంబాబు,సీనియర్ అభిమాని రాపాక కాంతరాజు,పట్టణ అధ్యక్షులు పాషా,పట్టణ ఉపాధ్యక్షులు మసూద్, పెద్దిరాజు,కాంపాటి ప్రసాద్, ఫణి, రమేష్, సురేష్,రవీందర్,మహేష్,సంజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



**ఇల్లందు, ఆగస్ట్ 9, ప్రజాజ్యోతి:** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసుల పక్షాన పోరాడిన వ్యక్తి కొమరం భీమ్ అని కొనియాడారు. అనంతరం ఆదివాసీ ముఖ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పి ఎన్. చంద్రభాను, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఇల్లందు ఏరియా జియం వీసం. కృష్ణయ్య, ఎస్ఐలు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, ఆదివాసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాండురంగాపురం గ్రామంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం



**పాల్వంచ (టౌన్),జులై. 09. (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లోని పాండు రంగాపురం గ్రామంలో, బీజేపీ నాయకుడు దాసరి రమేష్ ఆధ్వర్యంలో "ఇంటింటికి బీజేపీ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మోడీ, గత 11 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ గృహాల గోడలపై వాల్ పోస్టర్లు అతికించారు. అదేవిధంగా, ప్రతి కుటుంబానికి జరిగిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు భూక్యా సీతారాం నాయక్, బుడగం రవి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల రమేష్, భూక్యా వెంకట్, డీ. రాజు, మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్, నరేష్ ,మల్లం సాగర్ , సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం





(మొదటి పేజీ తరువాయి...)

జరుగగా ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓఎస్డి నరేందర్ ,భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ , సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్ ,చర్ల మండల సీఐ రాజు వర్మ ,ఎస్సై నర్సిరెడ్డి, ఎస్సై కేశవ లను ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలు అయిన డప్పులతో కొమ్ము నృత్యాలతో స్వాగతం పలకడం జరిగినది.ఈ సందర్భగా ఆదివాసీ జె ఏ సి నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోని ఆదివాసీలందరికీ గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తారీఖున ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటూ ఉంటారు అని ఈ ఆదివాసి దినోత్సవమును ప్రపంచ దేశాలతో పాటు ఐక్యరాజ్యసమితి కూడా ఘనంగా జరుపుకుంటుంది అని అన్నారు. ఆదివాసీల సాంప్రదాయాలు ,భాషలు,సంస్కృతులు విభిన్నము గా ఉంటాయని గిరిజన సంఘాలు, గిరిజన సంస్థలు సామూహికంగా ప్రపంచమంతా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ ఆదివాసి దినోత్సవంను ఘనంగా జరుపుకుంటారు అని అన్నారు . గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపించడానికి వారికి గుర్తింపు వచ్చేలాగా వారిని ప్రోత్సాహించటం కోసం విద్య ,వైద్యం వంటి సదుపాయాలని అందిస్తూ ఉన్నారు అని ఈ అవకాశాలను ఆదివాసీలు అందరు ఉపయోగించుకొవాలని అందరికి ఆదర్శంగా ఉండాలని అన్నారు . భద్రాద్రి జిల్లా ఓఎస్ డీ నరేందర్ మాట్లాడుతూ ఆదివాసీలు వారి జీవన విధానాలు వారి సాంప్రదాయాలు వేరైనప్పటికీ వారిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పోలీసు శాఖ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని వారికి విద్య, వైద్యం, ఆరోగ్యం అందించేలా కృషి చేస్తున్నదని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క ఆదివాసి వినియోగించుకోవాలని అందరికీ ఆదర్శంగా నిలవాలని మీకు ఏ సహాయం కావాలన్నా పోలీసు వారిని సంప్రదిస్తే మీ సమస్య పరిష్కారానికి మేము ముందు ఉంటామని హామీ ఇవ్వటం జరిగింది. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ: ఆదివాసీల అభివృద్ధికై పోలీసు శాఖ అన్ని విధాల సహాయం చేస్తూ ఉన్నదని ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ మీ జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని తెలియజేస్తూ అందరికీ ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చర్ల సీఐ రాజు వర్మ మాట్లాడుతూ: ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఉద్దేశించి చర్ల మండల సిఐ రాజు వర్మ మాట్లాడుతూ ఆదివాసీలు అడవుల్లోనే ఉంటున్నారని వారు అడవిని వదిలి విద్యతో నైపుణ్యం పొంది అందరితోపాటు సమాజంలో అభివృద్ధి చెందుతూ అడుగులు వేయాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసి పిల్లలను చదివించే బాధ్యత వాళ్ళ తల్లిదండ్రులది అని ఎవరైతే బాగా చదువుకుంటారో వారు గొప్ప ఉన్నత స్థాయికి చేరుతారని ఆదివాసీలకు అండగా విద్య, వైద్యం ,అందేలా వీరి అభివృద్ధికై పోలీసు శాఖ అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ఉందని ఏ అవసరం ఉన్న పోలీసు శాఖను సంప్రదిస్తే వారికి సహాయం చేసేందుకు ఎప్పుడూ ముందే ఉంటామని అన్నారు . ఆదివాసులు విద్యపై శ్రద్ధ పెట్టి మంచిగా చదువుకొని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలవాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓఎస్డి నరేందర్ ,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్, చర్ల మండల సీఐ రాజు వర్మ ,ఎస్ఐ నర్సిరెడ్డి, ఎస్ఐ కేశవ్ ,చర్ల మండల ఆదివాసి జేఏసీ నాయకులు, ఇరప వసంత్, సత్యనారాయణ ,హిమగిరి ,పాపారావు, ఇర్పా శ్రీను ,పాయం సత్యనారాయణ ,ఆదివాసీ సంఘ నాయకులు, ఆదివాసీలు, చర్ల మండల ప్రజలు ,పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కులను కాలరాస్తున్న పాలకులు

- ఆదివాసీల హక్కుల పరిరక్షణ కు ఉద్యమించాలి

**ములకలపల్లి, ఆగస్టు 9, ప్రజాజ్యోతి:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని హక్కుల పరిరక్షణ దినం గా జరుపుకోవాలి మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం ఆదివాసీల హక్కులను పాలకులు కాలరాస్తున్నారని, ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం అన్నారు. శనివారం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ అధ్యక్షతన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 9 న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రజాస్వామ్యవాదులు, ఆదివాసీలు అందరూ కలసి ఆదివాసీ హక్కుల పరిరక్షణ దినం గా జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. గతంలో అడవులను అనుభవిస్తూ స్వతంత్రంగా స్వేచ్ఛగా జీవించిన ఆదివాసి ప్రజల హక్కులను నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, ఆదివాసులను అడవి నుంచి దూరం చేసి వారి హక్కులను హరిస్తున్న ప్రభుత్వ దుర్మార్గాపు చర్యలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరిట ఆదివాసీ గిరిజనుల జీవనాధారమైన అడవులను,పోడు భూములను,ఖనిజ సంపదను పెట్టుబడిదారీ వర్గాల లాభాల కోసం కొళ్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ ప్రయత్నాలను ఎదిరించి ప్రభుత్వాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే పరిస్థితి ప్రపంచ వ్యాపితంగా వున్నదని, ఆ పరిస్థితుల్లోనే ఐక్యరాజ్యసమితి 1994నుండి ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించి అన్ని దేశాలు ఆదివాసీల ప్రయోజనాలకు కృషి చేయాలని ప్రకటించిందని తెలిపారు. భారత ప్రభుత్వం అంగీకరించినా పాటించటం లేదని ఆరోపించారు. .రాష్ట్రంలో కొన్ని చోట్ల ప్రభుత్వం ప్రచారం కోసం అరకొర పథకాలను చేపట్టినా వాటివల్ల ప్రయోజనం లేదని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం మరింత వేగంగా ఆదివాసీ గిరిజన వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని, ప్రస్తుత రాజ్యాంగాన్నే మార్చాలని, ఫాసిస్టు రాజ్యస్థాపన కోసం, ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలు అవలంభిస్తున్నదని గిరిజనాభివృద్ధికి నిధులు తగ్గిస్తు అణిచివేత విధానాలు అవలంభిస్తున్నారని అన్నారు. మావోయిస్టుల అణిచివేత పేరిట ఆదివాసీ గిరిజనులైన తన దేశ ప్రజలపైనే యుద్ధం చేస్తున్నదని మణిపూర్లో మత దురహంకారంతో తెగల మధ్య ఆరని అగ్నిగుండం చేస్తున్నదని కులగణన పేరిట ఆదివాసీ గిరిజనులందరిని హిందువులేనని ప్రకటించే ప్రయత్నం చేస్తున్నదని. అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అనేక వాగ్దానాలు చేసి అధికారం చేపట్టినా గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ఆదివాసీ గిరిజన వ్యతిరేక విధానాలనే అనుసరిస్తున్నదని అన్నారు. సాగులో వున్న పోడు భూములన్నింటికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజనుల ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన పిసా చట్టం,1/70 రెగ్యులేషన్, గిరికిలానీ కమీషన్ సూచనలు ప్రక్కన పెట్టారని ఏజెన్సీ అభివృద్ధి పేరిట చట్ట విరుద్ధంగా ఇసుక, నీరు, అటవీ వనరులు కొల్లగొట్టబడుతున్నారని అన్నారు. సదస్సు అనంతరం పార్టీ ఆఫీసు నుండి మండల ప్రధాన బస్టాండ్ సెంటర్ వరకు అరుణోదయ కళాకారులు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్, జిల్లా నాయకులు కల్లూరు కిషోర్, మండల నాయకురాలు నూపా సరోజిని, నాయకులు ఎర్ర గొర్ల రామారావు, వెలకం చలమన్నా, నాయకులు కురుసం ముఖేష్, పాయం రాజులు, తదితరులు పాల్గొన్నారు.



# పాలకులకు ఆదివాసీలపై కపట ప్రేమ చూపుతున్నారు

- ఐక్యరాజ్యసమితిలో ఇచ్చిన హామీ నేటికీ అమలు జరగటం లేదు
- గిరిజన సంక్షేమానికి అవసరమైన నిధులు ప్రభుత్వాలు కేటాయించాలి... కెచ్చెల రంగారెడ్డి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు
- ఆదివాసీ గ్రామాలకు సరైన రహదారి సౌకర్యాలే లేవు
- నాయకులు గొప్పలే చెప్ప కుంటున్నారు... గోకినేపల్లి ప్రభాకర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు



**అశ్వారావుపేట, ఆగస్టు 09, ప్రజాజ్యోతి:** కేంద్ర ,రాష్ట్ర, ప్రభుత్వాల పాలకులు ఆదివాసీలపై కపట ప్రేమ చూపుతున్నారని 1994వ సంవత్సరంలో ఐక్య రాజ్యసమితి సమావేశంలో ఇచ్చిన హామీని భారతదేశం నేటికీ అమలు చేయకపోవడం వారి పట్ల ప్రభుత్వాలు చూపుతున్న నిరంకుశత్వానికి నిద ర్శనమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రంగారెడ్డి విమర్శించారు. శనివారం వాసం బుచ్చిరాజు అధ్యక్షతన నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రంగారెడ్డి మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితి నిర్ణయాన్ని భారతప్రభుత్వం అమలు చేయాలని, వారికి రాజ్యాంగంలో కల్పించిన 5,6 షెడ్యూలను అమలు చేసి స్వయం పాలన అందించే దిశగా చర్యలు తీసుకో వాలన్నారు. 1/70 రెగ్యులేషన్, పీసా చట్టం ,అటవీ హక్కుల చట్టం, జీవో నెంబర్ 3 ని అమలు చేయడంతో పాటు హక్కు పత్రాలను ఇవ్వాలని ఆదివాసీ గిరిజనులపై అటవీ అధికారులు దాడులను ఆపాలని వారి సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి విద్య వైద్యంతో పాటు ఉపాధి కల్పిం చాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో ఆది వాసీలను వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారని,కొమరం భీం జిల్లాలో పులుల రక్షణ పేరుతో ఫారెస్ట్ కన్జర్వేషన్ జీవో 49 తీసుకొచ్చి 339 ఆదివాసి గ్రామాలను ఖాళీ చేయాలన్న దుర్మార్గపు ఆలోచనలను ఉపసంహరిం చుకోవాలన్నారు. జనగణన పేరుతో ఆదివాసీ లందరినీ ఒక మతానికి చెందిన వారిగా నమ్మించే ప్రయత్నం బిజెపి చేస్తుందని వారి కుట్రలను మాను కోవాలని హెచ్చరించారు.

### స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా ఆదివాసీలు ఇంకా అభివృద్ధికి దూరంగానే ఉన్నారు.. ప్రభాకర్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ జిల్లా నాయకులు

స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన గిరిజన గ్రామాలకు సరైన రహదారి సౌకర్యాలు లేవని ఆదివాసుల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం పనిచే స్తున్నామని చెబుతున్న ప్రభుత్వాలు మాటలకే పరిమితం అయ్యాయని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు ప్రభాకర్ అన్నారు. శనివారం ఆదివాసి దినోత్సవం సందర్భంగా జరిగిన సభలు ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులకు కనీస సౌకర్యాలైన విద్యా ,వైద్యం, గృహవసతిని కూడా ప్రభుత్వాలు కల్పించటం లేకపోవడం దుర్మా



ర్గమన్నారు. నేటికీ బస్సు సౌకర్యం లేని ఎన్నో ఆదివాసి గ్రామాలు ఉన్నాయంటే వారి పట్ల పాలకులుకున్న చెత్త శుద్ధి తెలుస్తుందన్నారు. ఆదివాసీ గిరిజనుల సంక్షేమ అభివృద్ధి చెందడం కోసం వారు చైతన్యంతో సంఘటనగా పాలకులపై పోరాడాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కంగాలకల్లయ్య, మండల నాయకులు బాడిస లక్ష్మణరావు, కంగాల భూలక్ష్మి , దర్మల శ్రీరాములు, పండ ముత్యాలు, కుంజా అర్జున్, అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు వాసం పోతురాజు, మడకం రామకృష్ణ ,పిఓడబ్ల్యు నాయకురాలు కొమరం సింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు అందరు  ఐక్యం కండి

- •తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం విజ్ఞప్తి

**చర్ల , ఆగష్టు 9:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సావం సందర్భగా ఐక్యరాజ్యసమితి పిలుపులో భాగంగా ఆగస్టు 9 న గిరిజన తెగలు తమ హక్కుల కోసం ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలు పునిచ్చింది.అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ఆగస్టు 9 నుండి 13 వరకు ఈ దినోత్సవాన్ని జరు పుకోవాలనీ పిలుపులో భాగంగ  ఆదివాసి గిరిజన సంఘం చర్ల మండల అధ్యక్షురాలు వరదల వరలక్ష్మి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గిరిజన తెగల ఉనికి ప్రమాదంలో పడుతోందని, వారికి ఉన్న హక్కులు క్రమంగా కోల్పోతూ కోట్లాదిమంది నిరాశ్రయులుగా మారుతున్న తరుణంలో గిరిజన హక్కులను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు, గిరిజన హక్కుల సంఘాలు పూనుకోవాలని 1994 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించింది అని ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్నిరకాల గిరిజన తెగలు ప్రపంచ హక్కుల దినంగా జరుపుకోవాలని మచ్చ రామారావు పిలుపునిచ్చరు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం లేదని తెలిపారు. రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం,అడవులు, భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలి అని గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం అనే నినాదాలతో  ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను గతంలో ఎన్నడులేని విధంగా కాళరాసే  ప్రయత్నం చేస్తోందని  ఆరోపించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు గిరిజన హక్కులను కాళరాస్తూ  నూతన అటవీ సంరక్షణ చట్టం 2023ను ఆమోదించిందన్నారు. దీనివలన దేశంలో కోట్లాదిమంది గిరిజనులు అడవుల నుండి గెంటి వేయబడి నిరాశ్రయులుగా మారే



ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇతర మతాల ప్రభావం వలన తర తరాలుగా గిరిజను కాపాడుకుంటూ వస్తున్న  సంస్కృతి,భాష,ప్రకృతి ఆరాధనా వంటి ఆచారాలు కనుమరుగవుతున్నాయని అన్నారు. గిరిజన తెగల ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2027లో చేపట్టబోయే జనాభా లెక్కల  మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ విశ్వాసాలు లేక ప్రకృతి ఆరాధికులు అనే ప్రత్యేక కాలాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన 16 రకాల వాగ్దానాలను తక్షణం అమలు చేసేందుకు తక్షణం కార్యాచరణ  ప్రకటించాలన్నారు.ఇచ్చిన  వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తుందని విమర్శించారు. సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెపుతున్న ప్రభుత్వం ఇప్ప టివరకు గిరిజన శాఖకు గిరిజన మంత్రిని నియమించలేదని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో పోరాడేందుకు గిరిజనులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి నవీన్ ,వ్యవసాయ కార్మిక సంఘం చర్ల మండల అధ్యక్షురాలు ఊడుగుల శారోని ,ఆటో యూనియన్ కార్మిక సంఘం సిఐటియు చర్ల మండల అధ్యక్షులు పామర్ బాలాజీ ,ఆటో యూనియన్ సెక్రటరీ సంపత్ , తులసి, కంచర్ల సతీష్, మున్నా ,తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆదివాసీల దినోత్సవం

- గిరిజనుల హక్కుల ను కాపాడాలని



**పాల్వంచ(రూరల్),ఆగష్టు 09,ప్రజా జ్యోతి :** ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా గిరిజనుల హక్కుల ను కాపాడాల నిల్వంచ _ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా గిరిజనుల హక్కుల ను కాపాడాలని పాల్వంచ నటరాజ్ సెంటర్ కొమరంభీం,విగ్రహం బస్స్టాండ్ వరకు ఆదివాసీల ర్యాలీ సాగినది.తెలంగాణ రైతు కూలీసంఘం జిల్లా కార్యదర్శి పున్నంచంద్,కుంజా వెంకటేశ్వర్లు,మమతల ఆధ్వర్యంలో జల్,జంగల్,జమీన్ ఆదివాసీలకే చెందాలని,గిరిజన చట్టాలను కాపాడాలని నినాదాలను ఇస్తూ సాగిన  ర్యాలీలో ఏ ఐ కే యం కే ఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న పాల్గొన్నారు. కొమరంభీం విగ్రహానికి పూలమాలను వేసి గౌరవ వందనం అర్పించినారు.తదుపరి ఈ ర్యాలీలోపాల్గొన్న గిరిజన సంగాల నాయకులనూ,సభ్యుల నూ,జనాలనూ ఉద్దేచించి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ 1/70,1996 పెసా చట్టాన్ని,2006 అటవీ హక్కుల చట్టాల ద్వారా గిరిజనుల హక్కులను కాపాడాలని,జల్,జంగల్,జమీన్ వీరికే చెందాలని,పోడుభూము లకు పట్టాలిచ్చి ప్రభుత్వహక్కు లను వర్తింప చేయాలనీ,గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలనీ,ఆపరేషన్ కగార్ను ఆపి గిరిజనుల ప్రాణాలను కాపాడాల ని కోరినారు.ఈ ర్యాలీలో బి.కిషన్, మమత,  కుంజా వెంకటేశ్వర్లు,గోపమ్మ, వెంకటమ్మ, సోమమ్మ, రాంబాబు, పూజిత, శాంతకుమారి, ప్రశాంత్..మొదలగు వారు సుమారు 150 మంది పాల్గోన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 9, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలు భారీ ఎత్తున జరుపుకున్నారు.  తమ్ముళ్ళు, అక్క చెల్లెలు మధ్య ప్రేమా భిమానాలు మరింత బలపడే ఈ పండుగకు ప్రతి కుటుంబం హర్షోత్సాహాలతో పాల్పడ్డారు. రాఖీ పండుగ కేవలం సాంప్రదా యం మాత్రమే కాదు, కుటుంబ బంధాలను మరింత గాఢం చేసే పవిత్రమైన బంధంగా భావి స్తారు. మండలంలోని ప్రజలు ఈ పండుగను సాంఘిక ఐక్యతకు మంచి సందేశంగా తీసుకొని జరు పుకున్నారు. విద్యార్థులు, వృద్ధులు, యువతులు ఈ వేడుకల్లో పాల్గొని ఆనందం పంచుకున్నారు. రాఖీ బంధం సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, విశ్వాసం మరియు పరస్పర సహకారానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సౌహార్ద్యం, అనురాగం మరింత  విస్త రించాలని ఆశిస్తున్నారని వర్గాలు తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రజలు తమ సంప్రదాయాలను గౌరవించి, ఇలాంటి సాంస్కృతిక వేడుకలను కొనసాగిస్తూ, ఆత్మీయ స్నేహాన్ని మెచ్చుకుంటూనే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.



